గదిన్ వి గదాధారి రోగి పుం విష్ణువు

గద్గద వి దగ్గుత్తిక పడినది(స్వరము) ద అ దగ్గుత్తికపడిన స్వరము కలుగునట్లు దః -దం దగ్గుత్తిక పడ్డిన వాక్కు

గద్య వి చెప్పదగినది ద్య వచనము పాదబద్ధము కాని పదభూలు కూర్పు

గన్తృ వి పోవువాడు

గన్త్రి సీ ఎద్దుబండి

గ ధ్ 10 ఆ (గ ధయతే గ ధిత) గాయపఱచుట అడుగుట కదలుట పోవుట

గంధః వాసన గంధకము గర్వము సంబంధము చందనము లేశము

గంధకః కసుపురంగుగల యొక మందు దినుసు

గంధన ఎడతెగని ప్రయత్నము నొప్పించుట చంపుట తెలుపుట సూచించుట

గంధఫలీ స సంపెంగ మొగ్గ

గంధమాదనః గండుతుమ్మెద మదపుటేనుగు గంధకము మేరుపర్వతమునకు ఉత్తరమున గల యొక కొండ

గంధమూషీ సీ చుంచు

గంధమృగః కస్తూరిమృగము

గంధర్వః దేవతలలో నొకతెగకు చెందినవాడు (దేవగాయకుడు) గాయకుడు గుఱ్ఱము కస్తూరిమృగము మగకోయిల

గభస్తిః పు సీ సూర్యకిరణము కిరణము - పు సూర్యుడు -సీ అగ్నిభార్య (స్వాహాదేవి)

గభస్తిమత్ పు సూర్యుడు

గభీర వి లోతైనది పల్లమైనది చొరరానిది తెలియరానిది మంద్ర(స్వర)ము

గమ్ 1 ప (గచ్ఛతి గత) పోవు కదలు వెడలు తొలగు చేరు దాటు

గమ వి పోవునది గమః పోవుట

గమక వి సూచకము

గమనం పోవుట చేరుట బాధపడుట పొందుట సంగమించుట..

గమనీయ గమ్య వి చేరదగినది తెలిసికొనదగినది సూచింపదగినది తగినది సంగమింపదగినది

గంభీర వి చూ గభీర రం తామరపూవు

గంభీరవేదిః ఎంత బాధించినను ఒడలెఱుగని యేనుగు ఎంత నేర్పినను గ్రహించని యేనుగు..

గర వి మ్రింగుట -రః పానీయము రోగము మ్రింగుట రః ర విషము విషమునకు విరుగుడు

గరణం మ్రింగుట విషము

గరలః లం విషము పాము విషము..

గరిమన్ పు బరువు గొప్పదనము ప్రధానత సర్వశ్రేష్ఠత అష్టసిద్ధులలో నొకటి

గరిష్ఠ వి మిక్కిలి బరువైనది మిక్కిలి ప్రధానమైనది

గరీయస్ వి రెంటిలో ఎక్కువబరువైనది రెంటిలో నెక్కువపెద్దది గురుతరము

గరుడః గరుత్మంతుడు

గరుత్ వి ఱెక్క గరుత్మత్ పు- పక్షి గరుత్మంతుడు

గరః బ్రహ్మ మానసపుత్రులలో నొకడు ఎద్దు వానపాము

గరరీ సీ తవ్వము పెరుగు చిలికెడి కుండ

గర్ 1ప 10ఉ (గరతి గరయతి తే గరిత) అరుచుట గరించుట బొబ్బ లిడుట

గరః ఏనుగుల ఘీంకారము మేఘ ధ్వని

గరన సీ హాము అరపు ఏనుగు గీపెట్టుట ఉఱుము

గరా గరిః మేఘములు ఉఱుముట

గరిత వి ధ్వనిచేయబడినది ఉఱుమ బడినది

గర్తః రంధ్రము గుంట గోయి -ర్తః పిఱుదుల మీది గుంట ఒకానొక రోగము

గరళః గాడిద గర్దభవిశేషము తం తెల్లకలువ

గరఖాండః కలుజువి

గరః కోరిక ఉత్కంఠ లోభము

గరన వి పేరాస కలవాడు

గరిన్ వి కోరువాడు లోభి

గర్భః కడుపు కడుపులోని పిండము బిడ్డ పనసంధులలో నొకటి (నాటకమందు)

గర్భవతీ చూలాలు

గర్భిణీ చూలాలు

గర్భిత వి గర్భవతియైన నిండిన

గర్వ్ 1ప (గర్వతి గర్విత) గర్వించు

గర్వః గర్వము పొగరు

గర్హ 1 10 ఆ (గర్హతే గర్హయతే గర్హిత) నిందించు దోషమాపాదించు

గర్హాణం ణా నింద

గర్హా నింద

గర్హ్యః వి నింద్యమైనది

గల్ 1స (గలతి గలిత) పడు జారు అదృశ్యమగు

గలః గొంతు కుత్తుక

గలనం జారుట

గలిత వి జారినది కరగినది అదృశ్యమైనది నష్టమైనది

గల్భ వి ధైర్యముగలవాడు

గల్లః చెక్కిలి

గవయః గురుపోతు

గవలః అడవి ఎనుబోతు

గవ్య వి గోవులు కలచోటు గోవు వలన పుట్టినది (పాలు పెరుగు మొ.) గోవులకు తగినది -వ్యం ఆలమంద ఆవుపాలు

గవ్యూతి తిః స్త్రీ రెండు కోసులు దూరము

గవేష్ 1ఆ 10ప (గవేషతే గవేషయతి గవేషిత) వెదకు వేటాడు అడిగి తెలిసికొను

గవేషః షణం షణా వెదకుట పరిశీలించుట.

గవేషిత వి పరిశీలింపబడినది
గహన వి లోతైనది దట్టమైనది
తెలిసికొనుటకు కఠినమైనది
గహ్వర వి లోతైనది - రః అడవి
గుహ చొఱరాని చోటు దాగి
యుండు చోటు మోసము పొదు
అఱపు ర పొదరిల్లు
గహ్వరి భూమి

గా

గాంగ వి గంగకు సంబంధించినది
గాంగేయ వి గంగలో నున్నది లేక
గంగనుండి వచ్చినది - యః భీష్ముడు
లేక స్కందుడు. యం స్వర్ణము
గాఢ వి లోనికి చొచ్చినది లోతుగా
నాటినది
గాణాపత వి గణపతికి సంబంధించినది
గాణాపత్యః గణపతిని పూజించువాడు
త్యం గణపతిపూజ
గాండివ - వం అర్జునుని విల్లు
గాండీవిన్ పు అర్జునుని పేరు
గాతుః కోకిల తుమ్మెద గంధర్వుడు
గాత్రం శరీరము అంగము, ఏనుగు
యొక్క ముందటి ఎక్కలు మున్న
గుబ్బోట్లు
గాథః పాట పాడుట
గాథకః - త్రికః గాయకుడు సామ
వేదమంత్రములు పాడువాడు

గాథా పద్యము చరిత్రము పాట
ప్రాకృతభాష
గాథికా పద్యము పాట
గాధ్ 1ఆ (గాధతే గాధిత)నిలచు
వెదకు ప్రవేశించు వెదకు
అడిగి తెలిసికొను పేను నేయు
గాధ వి లోతులేనిది ధః మిట్ట
కోరిక
గాధిః ధిన్ పు విశ్వామిత్రుని
తండ్రి
గాధేయః విశ్వామిత్రుడు
గానం పాట పాడుట
గాంధర్వ వి గంధర్వులకు సం
బంధించినది అష్టవిధవివాహ
ములలో నొకటి ఒకానొక
ఉపవేదము (సంగీతశాస్త్రము), గుఱ్ఱ
ము. ర్వః గంధర్వుడు గాయకుడు
గాంధార ఒకదేశము
గాంధారిః శకుని దుర్యోధనుని
మేనమామ
గాంధారి గాంధారరాజు సుబలుని
కూతురు ధృతరాష్ట్రుని భార్య
గామిన్ వి పోవువాడు (వాహనము
పై) పోవువాడు సంభోగించువాడు
గాంభీర్య లోతు గంభీరత
గాయకః పాడువాడు
గాయత్రి 14 అక్షరములు కలవైదిక
ఛందస్సు సంధ్యలయందు

ద్విజులు పలుమారు లుచ్చరించు
మ మంత్రము
గాయనః గాయకుడు
గారుడ వి గరుత్మ తునకు స బం
ధి చినది
గారుడః ద గరుడపచ్చ (నవరత్న
ములలో నొకటి)
గారుత్మత గరుడపచ్చ
గార్హపత్య గృహస్థు సదా నిర్వహి చు
మూాడగ్నులలో నొకటి
గార్హస్థ్య గృహస్థజీవనము
గాని సీ ని ద
గాహ్ 1ఆ (గాహతే గాఢ -గాహిత)
(నీట)లోనికి చొచ్చుట స్నానము
చేయుట ప్రవేశి చుట కలత నొందిం
చుట చిలుకుట కదల్చుట దాగుట
నాశము చేయుట
గాహః ప్రవేశము స్నానము లోతు
గాహన చొచ్చుట స్నానముచేయుట

గి

గిర్ సీ వాక్కు భాష సరస్వతి
గిరా వాక్కు భాష
గిరిః కొ డ ఉన్నతప్రదేశ్యము సన్యా
సులకు ఆదరపూర్వకముగ నియ
బడు బిరుదము
గిరికా చిటెలుక
గిరిశః శివుడు
గిల్ 6ప (గిలతి గిలిత) మ్రింగు
గిలగిలః మొసలి
గిలన తినుట మ్రి గుట

గీ

గీత వి పాడబడినది ఉచ్చరి పబడి
నది చెప్పబడినది
గీతక పాట
గీతిః సీ పాడుట పాట
గీతికా చిన్నపాట
గీతిన్ వి గానము చేయువాడు
గీర్ణ వి మ్రింగబడినది తినబడినది

గు

గుచ్ఛః పూలగుత్తి
గుజ్ 1ప (గు జతి గు జిత) ధ్వని
చేయు రొదచేయు
గుజః ఝు కారము పూలగుత్తి
గు జనం మెల్లగా ధ్వనిచేయుట
గు జా చిన్న పొదరిల్లు
గుటికా మ దుగోలీ
గుడః బెల్లము ఏనుగు కవచము కబ
ళము పొగడచెట్టు
గుడాకా సోమరితనము నిద్ర
గుడాకేశః అర్జునుడు
గుణ 10 ఉ (గుణయతి తే గుణిత)
రెట్టి చు ఉపదేశి చు ఎంచు
గుణః గుణము (మ చి లేక చెడ్డది
ఒక సదు ణము ఉపయోగము

ఫలము ద్రాడు అల్పద్రాడు పీజ
య దలి తీగె అవృత్తి గొప్ప
దనము 3 అను సంఖ్య
గుణనం గుణించుట లెక్క చుట
గుణములను వివరి చుట
గుణవత్ వి మ చి గుణములు కల
వాడు
గుణికా క తి
గుణిన్ వి గుణవ తుడు ఉత్తముడు
గుణీభూత వి ప్రాధాన్యము లేనిది
తన మూలార్థమును పోగొట్టుకొని
నది
గుంఠ్ 10ఉ (గుంఠయతి-తే గు ఠిత)
చుట్టు మూయు కప్పివేయు దాచు
గుంఠన దాచుట కప్పుట
గుణ్య వి గుణములు కలది గుణింప
వలసినది వర్ణించవలసియున్నది
ప్రశ స పవలసినది
గుద ముడి మలద్వారము పాయువు
గుప్ 1ప (గోపాయతి గోపాయిత
గుప్త) కాపాడు రక్షించు పర్య
వేక్షి చు దాచు 10ఉ (గోపయతి
తే) ప్రకాశి చు దాచు
గుప్త వి కాపాడబడినది దాచబడి
నది అగపడనిది
గుప్తిః సీ దాచుట కాపాడుట
మూయుట
గుఫ్ గుఫ్ 6ప (గుఫతి గుఫతి
(గు ఫిత) కలిపి కట్టుట లేక
కూర్చుట వ్రాయుట రచి చుట
గు ఫః కూర్పుట రచి చుట
గురు వి బరువైన గొప్ప పెద
పొడవైన ప్రధానమైన క్లిష
మైన జీర్ణముకాని ఉత్తమ
మైన గర్వించిన
గురుః త ద్రి ఆదరణీయుడు
ఆచార్యుడు ఉపాధ్యాయుడు
అధిపతి బృహస్పతి అన్న
గుర్వీణీ గుర్వీ గర్భవతి చూలాలు
గుల్ఫః చీలమ డ
గుల్మః - ల్మ వృక్షసమూహము
పొద చిన్న సేనాదళము
గుహ్ 1ఉ (గుహతి తే గూఢ)
దాచు కప్పిపెట్టు, రహస్యముగ
నుంచు
గుహః కుమారస్వామి గుణ్ణము
రాముని మిత్రుడగు నిషాదరాజు
గుహా గుహ దాగుచోట గోయి
పల్లము హృదయము
గుహ్య వి దాచదగినది హ్యః
కాటేలు వ చన హ్య మగ
గుణి యోని రహస్య విషయము
గుహ్యకః యక్షుడు దేవతావిశేషము

గూ

గూః సీ మురికి
గూఢ వి దాగినది రహస్యముగ
ను చబడినది మూయబడినది

గృ

గృ 1ప (గరతి) చల్లు తడపు
గృజ్ గృ జ్ 1ప (గరతి/గ జతి) ధ్వనిచేయు గరి చు
గృధ్ 4ప (గృధ్యతి గృద) కోరు తీవ్రముగ కా క్షి చు
గృధ్ను వి పేరాస కలవాడు
గృధ్ర వి అత్యాశకలది -ధ్రః -ధ్ర గ్రద్ద
గృష్టిః సీ ఒక్కసారి యీనిన ఆవు
గృహం ఇల్లు నివాసము భవనము భార్య (ఇది పు లి గమునను బహు వచనాంతముగ ఏకవచ నార్థమున ప్రయుక్త మగును
గృహిణీ గృహస్థుభార్య ఇల్లాలు
గృహిన్ పు గృహస్వామి
గృహీత వి పట్టుకొనబడినది అ గీ కరి చబడినది పొందబడినది ధరి పబడినది దొంగిలి పబడినది తెలిసికొనబడినది నేర్వబడినది
గృహీతిన్ వి గ్రహించినవాడు అరము చేసికొనినవాడు
గృహ్య వి ఆకర్షనీయుడు సంతోష పెట్టదగినవాడు అధీనుడు పెంచు కొనబడినవాడు
గృహ్యః గృహము దు నివసించు వాడు పెంపుడు జంతువు

గ్రా

గ్రా 9ప (గృణాతి గూర్ణ)పలు కుట మాటలాడుట మెచ్చు కొనుట 6ప (గిరతి-గిలతి) మ్రి గుట తినుట క్రక్కుట

గే

గేయ వి గాయకుడు పాట యం పాడుట గానకళ
గేహ ఇల్లు
గేహిన్ వి గృహస్థు
గేహినీ భార్య గృహిణి

గై

గై 1ప (గాయతి గీత) పాడుట పాట పాడుట చెప్పు వివరించు
గైరిక వి కొ డపై పుట్టినది

గో

గో పు సీ (గౌః ప్రథమా ఏ) ఆల మ ద (బ)గో సంబంధమైనవి (పాలు మొ) నక్షత్రములు ఆకా శము దేహ ద్రుని వజ్రాయుధము కా తికిరణము బాణము
గో పు ఎదు రోమము జ్ఞానే ద్రి యము సూర్యుడు చ ద్రుడు గుఱ్ఱము
గో సీ ఆవు భూమి వాక్కు సర స్వతి, తల్లి నీరు కన్ను
గోణి గోనె ద్రోణపరిమాణము చిరి గిన వస్త్రము.

గోతమః ఒక మహర్షి
గోతమీ అహల్య గోతముని భార్య
గోధా- గోధికా ఉడుము
గోపః రక్షకుడు దాగుట నిద
ఆందోళన వెలుగు
గోపాయనం కాపాడుట
గోప్తృ వి రక్షకుడు దాగియుండు
వాడు
గోమయః -యం ఆవుపేడ
గోలః బంతి గోళము
గోలకః బంతి కొయ్యబంతి భర్త
మరణించిన తరువాత పుట్టినవాడు
గోష్ 1 ఆ (గోషతే) ప్రోగుచేయుట
గోష్ఠః-ష్ఠం గోశాల
గోష్ఠీ సీ సమావేశము సభ, సభా
షణ.
గోష్పద ఆవుపాదము నేలపై ఆవు
పాదమ్ము గురు

గౌ

గౌడః గౌడదేశము
గౌణ వి అప్రధానము అధీనము
గౌణ్య అప్రధానత పరాధీనత
గౌతమః భరద్వాజమహర్షి శతాన
దుడు (గోతముని కుమారుడు)
కృపాచార్యుడు బుదుడు న్యాయ
దర్శనకారుడు
గౌతమీ ద్రోణునిభార్య (కృపి), గోదా
వరీ నది, బుద్ధునితల్లి గౌత
ముని న్యాయశాస్త్రము, పసుపు
గౌనర మహాభాష్యకారుడగు పత
జలి
గౌరః వి తెల్లని పసుపుపచ్చని
ఎఱ్ఱని ప్రకాశమానమగు సు
దరమగు రః తెలుపు పసుపు
వర్ణము ఎఱుపువన్నె తెల్లావాలు
చంద్రుడు బంగారు పద్మ
కేసరము బంగారము
గౌరవ బరువు ప్రాధాన్యము
మహార్ఘము ప్రాధాన్యము గౌర
వము పొదవు గా భీర్యము
గౌరీ పార్వతి ఎనిమిదేండ్ల కన్య
ఋతుమతి కాని కన్య భూమి
పసుపు వరుణునిభార్య మల్లికా
లత తులసీమొక్క

గ్ర

గ్రథ్ గ్రన్థ్ 1ఆ (గ్రంథతే గ్రం
థతే) కూర్చుట వంగుట
గ్రథన కట్టుట రచించుట
గ్రన్థ్ 1 9ప 10ఉ 1ఆ (గ్ర
థతి గ్రథ్నాతి గ్రథయతి-తే
గ్రంథతి తే) కట్టుట క్రమ
ముగానుంచుట వ్రాయు రచిం
చు ఉత్పత్తిచేయు
గ్రంథః కట్టుట, కలిసి కట్టుట,
రచన గ్రంథము 32 అక్షర
ములు గల అనుష్టుప్ శ్లోకము
గ్రంథిః ముడి వస్త్రమున ముడి కీలు,
మోసము, అసత్యము వాపు

గ్రథిన్ పు. గ్రంథపాఠకుడు

గ్రస్ 1ఆ (గ్రసతే గ్రస్త) తిను మ్రింగు జీర్ణించుకొను పట్టుకొను గ్రహముపట్టు చెడగొట్టు 1ప 10ఉ (గ్రసతి గ్రాసయతి -తే) తిను మ్రింగు

గ్రసనం మ్రింగుట తినుట పట్టుకొనుట సూర్యచంద్రుల అసంపూర్ణగ్రహణము

గ్రస్త వి. తినబడినది మ్రింగబడినది పట్టుకొనబడినది

గ్రహ్ 9ఉ (గృహ్ణాతి గృహ్ణీతే గృహీత) పట్టుకొను తీసికొను స్వీకరించు అంగీకరించు బంధించు నిలుపు ఆకర్షించు జయించు సంతోషపెట్టు తెలిసికొను అర్థము చేసికొను నమ్ము ఊహించు పలుకు కొను, దొంగిలించు ధరించు పరిశీలించు గ్రహణముపట్టు

గ్రహః పట్టుకొనుట పట్టు తీసుకొనుట దొంగిలించుట గ్రహణము గ్రహము మొసలి బాలగ్రహము ప్రయోజనము అనుకూల్యము

గ్రహణ పట్టుకొనుట స్వీకరించుట పలుకుట ధరించుట గ్రహణము నేర్చుకొనుట మనసున పట్టించుకొనుట సంపాదించుట

గ్రహణిః -ణీ స్త్రీ అతిసారము

గ్రహీతృ వి. తీసికొనువాడు పరిశీలకుడు

గ్రామః ఊరు జాతి సమూహము

గ్రామటికా కుగ్రామము

గ్రామీణః వి. పల్లెటూరివాడు కుక్క- ఆవు

గ్రామ్య వి. పల్లెలోనుపయోగించునది పల్లెలో నివసించునది నీచమైనది -మ్యః పెంపుడు కుక్క- మ్యం నీచభాషణము

గ్రావన్ పు. రాయి కొండ మేఘము

గ్రాస నోటపట్టినంత పదార్థము ఆహారము పౌష్టికాహారము సూర్యుడు లేక చంద్రుని గ్రహణముపట్టిన భాగము

గ్రాహ వి. పట్టుకొనువాడు తీసికొనువాడు -హః పట్టుకొనుట గ్రహించుట, మొసలి కారాబద్ధుడు అంగీకరించుట తెలిసికొనుట జ్ఞానము నిశ్చయము రోగము

గ్రాహక వి. తీసికొనువాడు -కః విషవైద్యుడు కొనువాడు పోలీసు అధికారి

గ్రీవా మెడ మెడవెనుకభాగము

గ్రీవిన్ పు. ఒంటె

గ్రీష్మ వి. వెచ్చని గోరువెచ్చని -ష్మః వేసవికాలము జ్యేష్ఠ ఆషాఢ మాసముల కాలము

గ్రైవ గ్రైవేయ వి కంఠమునకు సం బంధించినది వ వేయ కం ఠా భరణము ఏనుగు మెడకు కట్టబడిన గొలుసు
గ్రైవేయకం కంఠాభరణము ఏనుగు మెడకు కట్టిన గొలుసు
గ్లపన ఎ డి చుట వాడజేయుట
గ్లస్ ఆ (గ్లసతే గ్లస్త) తిను
గ్లాని: స్త్రీ దౌర్బల్యము అలసట
గ్లాస్నుని రోగగ్రస్తుడు
గ్లై. ప. (గ్లాయతి, గ్లాన)ఏవగని చేయు టకును ఇష్టములేమి హర్షములేమి
గ్లోపనం దైన్యము
గ్లౌ:-పు చంద్రుడు

ఘ

ఘట్ 1.ఆ. (ఘటతే ఘటిత) ఏదేనొక కార్యమున నిమగ్నుడగుట ప్రయత్నము చేయుట (ణిచ్ ఘటయతి) కలుపుట కూర్చుట తెచ్చుట
ఘట: మట్టితో చేసిన కుండ కూజా నీరు పోసుకొను పాత్ర కుంభరాశి ఏనుగు కుంభస్థలము ఉచ్ఛ్వాస నిశ్వాసములను నిలుపుచేయుట ఇరువది ద్రోణముల పరిమాణము
ఘటక వి ప్రయత్నశీలుడు కూర్చు వాడు సంబంధించినవాడు క: వివాహ సంబంధములు కూర్చువాడు వంశావళి వ్రాయువాడు

ఘటజన్మన్ పు అగస్త్యుడు
ఘటనం నా ప్రయత్నము సంఘటన చేయుట చేరుట
ఘటా ప్రయత్నము సమూహము ఏనుగుల గుంపు సమావేశము
ఘటికా చిన్నకడవ ఇరువదినాలుగు నిముసముల కాలము
ఘటీ చిన్నకూజా 24 నిముసముల కాలము
ఘట్ట్ 1 ఆ (ఘట్టతే) 10 ఉ (ఘట్టయతి తే ఘట్టిత) కదల్చుట ఊపుట తాకుట రుద్దుట
ఘట్ట: నదీతీరమున రేవు నిలుచు తావు సుంకము తీసికొను చోటు
ఘట్టనం నా తాకిడి ఒరపిడి రుద్దుట దెబ్బ గాయము
ఘంటా గంట
ఘంటాపథ: రాజమార్గము
ఘన వి దృఢముగానున్న దట్టముగానున్న వ్యాపించిన కచ్చితాళము మున్నగునది (వాద్యము)
ఘనకాల: వర్షాకాలము
ఘననాద: మేఘధ్వని
ఘనవ్యపాయ: మబ్బులు తొలగుట శరదృతువు
ఘనసార గటి దృఢమైన -ర: కస్తూరి
ఘనాగమ: మేఘముల రాక వర్షర్తువు

ఘనాఘనః దట్టమైన మేఘము ఇంద్రుడు మదించిన ఏనుగు
ఘనాత్యయః మబ్బులు తొలగుట శరదృతువు
ఘర్ఘరీ చిన్న చిన్న గంటలు కట్టిన మొలత్రాడు
ఘర్మః వేడి గ్రీష్మర్తువు చెమట
ఘర్మజలమ్ చెమట
ఘర్మదీధితిః సూర్యుడు
ఘర్షణ ఒఱయుకొనుట రాయిడి
ఘస్ 1 2 ప (ఘసతి ఘస్త ఘస్త) తిను భ్రమింగు
ఘస్మరః వి తిండిపోతు
ఘస్రః ఒకరోజు

ఘా

ఘాతః దెబ్బ నాశము చంపుట గుణించగా వచ్చినది (గణితము)
ఘాతక వి చంపువాడు
ఘాతిన్ వి చంపువాడు నాశకుడు
ఘాసః గడ్డి లేతగడ్డి

ఘు

ఘుటికా చీలమండ
ఘుణః కొయ్యను తొలుచు పురుగు
ఘుణాక్షరమ్ పురుగు తొలుచుటచే కొయ్యపై లేక పుస్తకపు పుటయందేర్పడు అక్షరమువంటి గుర్తు
ఘుణాక్షరన్యాయః అప్రయత్నముగ కార్యము నెరవేరుట పురుగుకొయ్యను తొలచగా అది అక్షరముల వలె కనబడుట అక్షరములు వ్రాయుట దాని సంకల్పము కాకున్నను అదితొలచిన గుర్తులు అప్రయత్నముగ అక్షరములవలె నుండుటచే యీన్యాయము వచ్చినది)
ఘుష్ 1ప 10 ఉ (ఘోషతి ఘోషయతి తే ఘుషిత ఘుష్ట ఘోషిత) ధ్వనిచేయుట ప్రకటించుట వెల్లడిచేయు
ఘుషిత ఘుష్ట వి వెల్లడిచేయబడినది
ఘుసృణ కుంకుమ పూవు

ఘూ

ఘూకః గుడ్లగూబ
ఘూత్కారః గుడ్లగూబ అఱపు
ఘూర్ణ్ 1ఆ 6 ప (ఘూర్ణతే ఘూర్ణతి ఘూర్ణిత) చుట్టు తిరుగుట కలతనొందుట
ఘూర్ణ వి కదలు వణకు ఇటు నటు కదలు
ఘూర్ణన చుట్టును తిరుగుట

ఘృ

ఘృ 1ప (ఘరతి ఘృత) చల్లు 10ఉ (ఘారయతి తే ఘారిత) అంతటను చల్లుట-తడుపుట)
ఘృణా దయ నిరాశ అరుచి
ఘృణిః కిరణము మంట పగలు సూర్యుడు

ఘృణిత్వమ్ దయ తిరస్కారము
ఘృణిన్ వి దయగలవాడు ని ది చు వాడు
ఘృతమ్ నేయి
ఘృతపాత్రమ్ నేతిగిన్నె
ఘృతప వి నేయిమాత్రము త్రాగువాడు
ఘృతపక్వ వి నేతితో వండినది
ఘృతప్లుత వి నేతితో తడుపబడినది
ఘృతార్చిస్ పు నేతిచే ప్రజ్వలి చు అగ్ని
ఘృతౌదన నేయి చల్లిన అన్నము
ఘృష్ 1ప (ఘర్షతి ఘృష) రాయు రుదు ఎ డిచేయు పోటీపడు
ఘృష్టి అడవిపంది

ఘో

ఘోటకః గుఱ్ఱము
ఘోణా ముక్కు
ఘోర వి భయ కరమగు తీవ్రమగు
ఘోషః ధ్వని ప్రకటనము కీర్తి గుడిసె పుకారు, గొల్లవాడు గొల్లపల్లె
ఘోషకః ప్రకటించువాడు అఱచు వాడు

ఘ్ర

ఘ్రా 1ప (జిఘ్రతి ఘ్రాత ఘ్రాణ) వాసనచూచు ముదుపెట్టుకొను
ఘ్రాణ ముక్కు
ఘ్రాణతర్పణ వి సుగంధముకలది
ఘ్రాత వి వాసనచూడబడినది ముదు పెట్టుకొనబడినది
ఘ్రాతిః సీ వాసనచూచుట

చ

చకాస్ 2ఉ (చకాస్తి చాకాసత) ప్రకాశించు
చకిత వి వణకుచున్న భయపడిన ఎరికియైన త అ భయముతో సంభ్రమముతో
చకోరః చకోరపక్షి
చక్రం బ డిచక్రము కుమ్మరిచక్రము విష్ణుని ఆయుధవిశేషము సమూహము
చక్రిన్ పు విష్ణువు కుమ్మరి చక్రవర్తి
చక్ష్ 2ఆ చూచు పరిశీలి చు పలుకు చెప్పు
చక్షుస్ న కన్ను చూపు దృశ్యము
చక్షుష్మత్ వి చూపుకలది చక్కని చూపు లేక కన్నులు కలది
చంక్రమణ పోవుట వెడలుట నడచుట మెల్లగా పోవుట
చచ్ 1ప (చ చతి చ చిత) కదలు చలించు
చచః బుట్ట ఐదు గుళముల కొల ఐదు ఐదు గుళముల కొలత
చచరిన్ పు క తిరిగి
చచరీకః క దిరిగ

చ చల వి కదలుచున్న వణకుచున్న అదరుచున్న నిలుకడలేకున్న లః గాలి ప్రియుడు లా లక్ష్మి మెఱుపు

చ బా వెదురుతో చేయబడినది బొమ్మ గడిబొమ్మ

చ చు వి ప్రసిద్ధుడైన తెలిసిన చతురుడైన -చుః లేడి చుః -చూ సీ పక్షిముక్కు -పుటః పుట పక్షిముక్కు(నోరుతెఱువనపుడు)

చ చుర వి చతురుడు అభిజ్ఞుడు

చట్ 1ప (చటతి చటిత) విఱుగుట పడుట వేఱగుట 10 ఉ (చాట యతి తే) చ పుట ఉద్- భయ పెట్టుట తొలగించుట నాశనము చేయుట

చటకః ఎచ్చుక

చటకా చటికా ఆడుఎచ్చుక

చటుః టు న దయావచనము పొగడ్త

చటుల వి వణకుచున్నది నిలుకడ లేనిది చ చలము అందమైనది అంగీకరి చదగినది

చణ వి (సమాసా త పదమైనపుడు) విఖ్యాతుడు ప్రసిద్ధుడు

చణకః సెనగగింజ

చ డ వి భయ కరమైన క్రూరమైన హింసాత్మకమైన ఆవేశముకల కోపించిన రోషముకల వెర్రిని నులివెచ్చని తీవ్రమైన -డ వేడి నులివెచ్చన రోషము ఆవేశము

చ డా డి దుర్గాదేవి ఆవేశము లేక తీవ్రకోపము కల స్త్రీ

చండాల వి క్రూరకర్మములు చేయు వాడు తక్కువ కులమువాడు త డ్రి శూద్రుడు తల్లి బ్రాహ్మ ణిగా కల సంకరవర్ణమున పుట్టిన వాడు

చ డాలికా చ డాలుని వీణ

చ డికా దురాదేవి

చ డిలః మ గలి

చతుర్ వి (బహువ) (చత్వారః పు చతస్రః సీ చత్వారి న)నాలుగు

చతుర వి నేర్పరి సమర్థుడు మేధావి సూక్ష్మబుద్ధి వేగముకల వాడు సు దరుడు రం చురుకు దనము గజశాల

చతుర్థ వి (స్త్రీ-ర్థీ) నాలుగవది ర్థం నాలవపాలు బ్రాహ్మణుని ధార్మి కజీవనపునాలవఅవస్థ(సన్యాసము)

చతుర్థక వి నాలవవాడు

చతుర్థీ చ ద్రమానపు నాలవతిథి

చతుర్ధా నాలుగు విధములుగా

చతుష్క వి నాలుగు కలది నాలింటి సమూహము నాలుగు స్తంభముల మ టపము

-చతుష్టయ వి (యీ సీ) నాలుగు కలది -యం నాలిటిసమూహము

చత్వర నాలుగు కోణములు కల చోటు పలుమారముల కూడలి యాగార్థము చదును చేయబడిన ప్రదేశము

చత్వారింశత్ స్త్రీ నలుబది

చదిరః చంద్రుడు కర్పూరము ఏనుగు పాము

చన అ లేదు మాత్రమే కాదు కూడ కాదు (దీనికి స్వతంత్ర ప్రయోగము లేదు) కిమ్ కదా కథ క్వ కదా కుతః ఇత్యాదులకు ఎమ్మట ప్రయుక్తమై అనిశ్చయాత్మకమగు అర్థము నిచ్చును చూ కిమ్ క్రి ద

చంద్ 1ప (చందతి చ దిత) ప్రకాశించు స తోషి చు ఆన దించు

చ దః చ ద్రుడు కర్పూరము

చందనః -న చ దనము (చ దన వృక్షము) దాని క బె లేక దానితో చేయబడిన మె త్తని పొడి లేక లేప ద్రవ్యము

చ దిరః ఏనుగు చంద్రుడు

చ ద్రః చంద్రుడు కర్పూరము నెమలి పి ఛములోని కంటి చిహ్నము నీరు బ గారము

చ ద్రమస్ చ ద్రుడు

చ ద్రికా వెన్నెల (పదా తళబ మైనపుడు) ప్రకాశము నిచ్చునది పెద్ద యాలుక చ ద్రభాగానది మల్లికాలత

చపల వి వణకుచున్న నిలుకడ లేనిది ఊగిసలాడునది క్షణికము వేగముకలది లః చాతకపక్షి చేప పాదరసము వ్యయము సుగ ధద్రవ్యము

చపలా మెఱుపు వ్యభిచారిణి మద్యము లక్ష్మీదేవి నాలుక

చపేటః చెంపదెబ్బ

చపేటా చపేటికా చె పదెబ్బ లె ప. కాయి

చమ్ 1ప (చమతి చా త) త్రాగుట ఆచమనము చేయుట తినుట ఆ(చామతి) ఆచమనము చేయుట

చమత్కరణ చమత్కారః చమ. త్కృతిః స్త్రీ మెచ్చుకొనుట ఆశ్చర్యము కావ్యసౌందర్యము

చమరః సవరపు మెకము ర వింజా మరము సవరము -రీ ఆడు సవ రపు మెకము చిగురుకొమ్మ

చమసః -సం సోమరసమును త్రాగు టకుపయోగి చు చతురస్రాకారము గల యజ్ఞపాత్రము

చమూః సేన 729 రథములు అన్ని యేనుగులు 2187 గుఱ్ఱములు 3645 కాల్బలును కల సేన

చమూరుః నానావర్ణములు గల ఒక మృగము

చ పకః స పెంగచెట్టు క స పెంగపూవు

చ పూ సీ గద్యపద్యమయమగు కావ్యము

చయ్ 1ఆ (చయతే చిత) పోవుట

చయః సమూహము ప్రోవు కోట కొరడు

చయన ప్రోగుచేయుట

చర్ 1 ప (చరతి చరిత) నడచు పోవు తిరుగాడు ఆచరి చు అభ్యసించు తిను మేయు

చర వి పోవునది తిరుగునది -రః వేగువాడు కుజుడు

చరణ ణం పాదము ఆధారము స్తంభము చెట్టువేరు పద్యమునం దలి నాలవభాగము వేదభాగము కులము ఆచరణము అభ్యాసము

చరణాయుధః కోడి

చరమ వి తుది చివరిది

చరిత వి తిరుగబడినది ఆచరి ప బడినది పొందబడినది తెలియ బడినది యీయబడినది తం నడవడి అలవాటు గమనము చేత పోకడ క్రమము జీవితము జీవితచరిత్ర చరిత్ర కథ

చరితార్థ వి గతారము ఈడేరినది

చరిత్రం నడవడి అలవాటు పని నిర్వహణము స్వభావము కర్తవ్యము

చరిష్ణు వి తిరుగునది క్రియాశీలమైనది

చరుః దేవతలకు సమర్పి చుటకై నీరు లేక పాలతో వ డెడు హవ్యము

చర్చ్ 10 ఉ (చర్చయతి తే చర్చిత) చదువు శ్రద్ధగా చదువు అనుశీలి చు అధ్యయనముచేయు 6 ప (చర్చతి చర్చిత)నిందించు ధిక్కరి చు విచారణ చేయు

చర్చన అధ్యయనము చేయుట అభ్యసించుటమాటిమాటికిచదువుట (చ దనాదులు) ఒడలికి పూసకొనుట

చర్చరికా చర్చరీ ఒక గానము తాళము ప డితుల సస్వర పాఠము హర్షధ్వని ఉత్సవము వంకరతిరిగిన వె ్రుకలు

చర్చా చర్చికా వల్లెవేయుట చదువుట విచారణ చేయుట పరిశీలి చుట విమర్శ శరీరమునకు చ దనాదులు పూసకొనుట

చర్చిత వి (ఒడలికి) పూయబడినది విచారణ చేయబడినది

చర్పటః బాచబడిన వ్రేళ్లు కల అఱచేయి చెంపదెబ్బ అప్పడము

చర్పటీ చపాతీ రొట్టె

చర్మన్ న చర్మము తోలు త్వగి ద్రియము డాలు

చర్మకారః కారిన్ పు మాదిగవాడు
చర్యా ఇటు నటు తిరుగుట మారము
త్రోవ వ్యవహారము ఆచరణము
అనుష్ఠానము అభ్యాసము
చర్వ్ 1 ప 10 ఉ (చర్వతి, చర్వ
యతి-తే చర్విత) నమలుట
తినుట కొఱుకుట పీల్చుట రుచి
చూచుట
చర్వణ ణా నములుట తినుట
ఆస్వాదము చేయుట ఆనందము
నొందుట
చర్విత వి నమలబడినది, కొఱుకబడి
నది తినబడినది, రుచిచూడబడినది
చర్వితచర్వణం నమలినదానినే నమ
లుట. చేసినపనినే మరల నిరర్థ
కముగ చేయుట
చల్ 1ప (చలతి చలిత) కదలు
వడకు అదరు నిలుకడలేకుండు
ఊగిసలాడు భ్రమించు చెదరు
చల వి కదలునది వణకునది తిరు
గునది అస్థిరమైనది నశ్వరము
భ్రాంతికలది -లం వణకునది అద
రునది వాయువు పాదరసము
-లా లక్ష్మి
చలన వి కదలునది వణకునది నం
అడుగు ఒక లేడి నం వణకుట
కదలుట తిరుగుట
చలిత వి కదలినది కల్లోలితమైనది
కలత నొందినది పోయినది తెలి
యనది తం కదలిక నడచుట
నాట్యవిశేషము
చష్ 1ఉ (చషతి తే) తినుట 1ప
(చషతి) చంపు కొట్టు గాయ
పఱచు
చషకః కం మద్యము త్రాగుపాత్ర
గిన్నె కం ఒకరకపు కల్లు తేనె

చా

చాకచక్యం వెలుగు ప్రకాశము
చాక్రిక వి చక్రసంబంధమైనది
-కః కుమ్మరి తైలికవాడు బండి
నడపువాడు
చాక్షుష వి కంటికి సంబంధించినది
కంటికగపడునది చూడదగినది
-షం కంటితో చూచి తెలిసికొన
దగినది
చాంచల్య నిలుకడలేమి వేగముగ
కదలుట కంపనము
చాటః మోసగాడు వంచకుడు
చాటకైరః పిచ్చుక (మగ) పిల్ల
చాటుః -టు న ప్రియమైన మాట
ఇష్టమగు వాక్యము ముఖస్తుతి
చాతకః వానకోయిల (వాననీటిచే
మాత్రమే జీవించు పక్షి)
చాతురీ సామర్థ్యము కుశలత
చాతుర్య చతురత నేర్పు
చాతుర్వర్ణ్య బ్రాహ్మణ క్షత్రియ
వైశ్య శూద్రులకు వర్ణవిభాగము

చాత్వాలః హోమకుండము
చాందనిక వి చందనము నుండి వచ్చినది
చాంద్ర వి చంద్ర సంబంధమైనది ద్రః చంద్రమాసము శుక్లపక్షము చంద్రకాంతశిల
చాంద్రీ వెన్నెల
చాంద్రాయణం ఒకానొక వ్రతము
చాప విల్లు-ఇ ధనుస్సు ధనూరాశి
చాపల -ల్యం త్వరితగతి, చంచలత నిలుకడలేమి తొందరపాటు
చామరః - రం చింజామరము
చామరపుష్పః పోకచెట్టు మొగలి మామిడి
చామరిన్ పు గుఱ్ఱము
చామీకరం బంగారము ఉమ్మెత్త
చాముండా దురాదేవి భీకరరూపము ఒక మాతృక
చాంపేయః అగరువు నాగకేసరము సంపెంగ -యం బంగారము
చారః పోవుట గమనము తిరుగుట కదలిక గూఢచారి ఆచారము అభ్యాసము చెలి చారు జీడిమామిడి
చారకః గూఢచారి గొల్లవాడు నాయకుడు వాహనము నడపువాడు, గుఱ్ఱపురౌతు కారాగారము
చారణః నానాదేశసంచారి యాత్రికుడు దేశద్రిమ్మరి యగునటుడు ఒకజాతి ఖేచరుడు వేదాధ్యాయి గూఢచారి
చారికా సేవకురాలు
చారితార్థ్యం సఫలత
చారిత్రం త్ర్యం శీలము వ్యవహారము పనిచేయుపద్ధతి మంచి నడవడి ప్రసిద్ధి విశ్వాసపదగియుండుట పాతివ్రత్యము సదాచారము స్వభావము
చారు వి సుందరమైనది చక్కనిది ప్రీతినిచ్చునది - రుః బృహస్పతి రునకుంకుమపువ్వు
చారుకేశ్య కుంకుమ మున్నగునవి పూసుకొనుట
చార్వాక బృహస్పతి శిష్యుడుగా చెప్పబడు కుతర్కము చేయుదార్శనికుడు ఇతడు భౌతికవాదము నాస్తికతలకు స్థూలరూపముగ ప్రవర్తకుడు మహాభారతమున వర్ణితుడైన ఒక రాక్షసుడు
చార్వీ సుందరాంగన వెన్నెల బుద్ధి కాంతి కుబేరుని భార్య
చాలః ఇంటి పైకప్పు పాలపిట్ట
చాలకః అదుపుతప్పిన యేనుగు
చాలనం చలింపజేయుట త్రిప్పుట జల్లెడ జల్లించుట
చాలనీ జల్లెడ
చాషః పాలపిట్ట

చి

చి 5ఉ (చినోతి చినుతే చిత) ఏరుకొనుట ప్రోగుచేయుట పొదుగుట ని పుట

చికిత్సక వైద్యుడు

చికిత్సా వైద్యము

చికీర్షా చేయవలెనను కోరిక

చికీర్షిత వి చేయదలచినది

చికీర్షుః చేయ నిచ్ఛకలవాడు

చికుర వి కదలునది అస్థిరమైనది ఆవేశముతో కూడినది —రః తల వెంట్రుకలు కొండ పాము

చిక్కః చిట్టెలుక

చిక్కణ వి నునుపైనది జారువది ణః పోకచెట్టు

చిక్కసః —స యవలపిండి

చించా చింతచెట్టు

చిత్ 1 ప 10 ఆ (చేతతి చేతయతే చేతిత) ప్రత్యక్షజ్ఞానము పొందుట చూచుట తెలిసికొనుట ప్రకాశించుట

చిత్ సీ ఆలోచనము ప్రత్యక్షజ్ఞానము ప్రజ్ఞ బుద్ధి తెలివి హృదయము ఆత్మ జీవుడు

చిత వి ప్రోవు చేయబడినది పొందబడినది

చితా చితిః చితికా సొద ప్రోగు

చిత్త వి చూడబడినది ప్రత్యక్షముగ తెలిసికొనబడినది విమర్శింపబడినది సంకల్పితమైనది

చిత్తం చూచుట ధ్యానము అవధానము అభిప్రాయము ఇచ్ఛ మనస్సు హృదయము తర్కము

చిత్తవిభ్రమః మతిచెడుట చిత్తచాంచల్యము

చిత్తాభోగః సుఖాదుల విషయమున మనస్సునకు కల నిబ్బరము

చిత్యః శ్మశానము —త్యా కట్టెలు ప్రోవుచేయుట వేదిక నిర్మించుట

చిత్ర వి ప్రకాశమానము స్పష్టము రుచికరము, వివిధము ఆశ్చర్యజనకము త్రః పలురంగుల సమూహము అశోకవృక్షము త్రం బొమ్మ చిత్రము మెఱయుచుండునగ అసాధారణతా తి ఆశ్చర్యము ఆకాశము ఒకకావ్యభేదము

చిత్రకః చిత్రకారుడు పులి చిఱుతపులి ఆముదపు చెట్టు చిత్రమూలము బొట్టు

చిత్రకరః కారః చిత్రములు వ్రాయువాడు రంగాజీవుడు

చిత్రకాయః చిఱుతపులి

చిత్రకృత్ చిత్రకారుడు తినాసచెటు

చిత్రదండః కందమొక్క

చిత్రపర్ణీ కోలపొన్న

చిత్రభానుః అగ్ని సూర్యుడు ఒక సంవత్సరము

చిత్రరథః సూర్యుడు ఒకానొక గంధర్వుడు ఒక విద్యాధరుడు
చిత్రశిఖ డిఃః బృహస్పతి
చిత్రశిఖండిన్ పు మరీచి మున్నగు సప్తర్షులు
చిత్రా ఒక నక్షత్రము గుమ్మడి
చిత్రిణీ స్త్రీజాతివిశేషము
చిన్త్ 10ఉ (చి తయతి -తే చింతిత) ఆలోచి చుట విమర్శి చుట స్మరి చుట
చింతన నా ఆలోచించుట
చి తాతల పు ఆలోచన దుఃఖముతో కూడిన ఆలోచన ఆతురత
చింతిత వి ఆలోచింపబడినది తల ప బడినది కనిపెట్టబడినది
చి త వి ఆలోచి పదగినది కని పెట్టదగినది
చిన్మయ వి విశుద్ధజ్ఞానపూర్ణమైనది ఆత్మస బ ధమైనది య విశుద జ్ఞానమయమైనది పరమాత్మ
చిపట వి చటిముక్కువాడు టః అటుకులు
చిపట చూ చపట
చిబుక గడము
చిమిః చిలుక
చిర వి చాలకాలమును డి యున్నది ప్రాతది —ర చాలకాలము ఈ చిరశబము ఏకవచన విభక్తి ప్రత్యయములతో చాలకాలము నుండి యను నర్థమున అవ్యయ ముగా ప్రయోగింపబడును
చిరకారిన్ చిరక్రియః వి విల బ ముగ పనులు చేయువాడు
చిర జీవ వి చిరకాలము జీవించు వాడు
చిరటీ చిరంటీ వివాహామైనను చిర కాలము తండ్రియి టనే యుండు యువతి యువతి
చిరత్న వి చాలకాలముగ నున్నది ప్రాచీనమైనది
చిరంతన వి చూ చిరత్న
చిరాయుస్ పు దేవుడు న బూరుగు చెట్టు
చిరిః చిలుక
చిర్భటీ నక్కదోస
చిల్ల్ 1 ప (చిల్లతి చిల్లిత) శిథిల మగుట వదులగుట
చిహ్న గుర్తు మచ్చ
చిహ్నిత వి గుర్తి చబడినది

చీ

చీత్కారః గాఢదలేక యేనుగు బాధ తోచేయు ఆక్రందనము
చీనః చైనాదేశము ఒక జి క ఒక విధమగు వస్త్రము
చీనా శుకం పటువస్త్రము

చీరం క్లీ కౌపీనము చిరిగిన వస్త్రపు ముక్క నారవస్త్రము చీర నాలుగు పేటల ముత్యాలహారము
చీరవాసస్ వి వల్కలధారి చినిగిన లేక పాతవస్త్రము ధరించినవాడు
చీర్ణ వి చేయబడినది అనుష్ఠింపబడినది నేర్వబడినది చీల్చబడినది
చీవరం వస్త్రము, పాతవస్త్రము
చీవరిన్ పు. భిక్షువు సన్యాసి

చు

చుక్రః పులుసు.
చుక్రా — క్రికా చింతచెట్టు
చుక్రిమన్ పు. పులుపు
చుచుకః కం చూచూకం స్తనాగ్రము
చుచు దరీ చుంచెలుక
చుచు వి సమర్థుడు ప్రసిద్ధుడు
చుద్ 10 ఉ (చోదయతి - తే చోదిత) పంపుము దుకు త్రోయు ప్రేరణచేయు ఉద్రేకపఱచు వత్తిడిచేయు
చుబుకః గడము
చుంబ్ 1 10 ఉ (చుంబతి తే చుంబయతి - తే చుంబిత) ముద్దు పెట్టుకొను
చుంబః; చుంబా చుంబన ముద్దు.
చుంబకః ముద్దు పెట్టుకొనువాడు మోసగాడు
చుంబనం ముద్దు పెట్టుకొనుట.
చుర్ 10 ఉ (చోరయతి తే చోరిత) దొంగిలించు
చురా దొంగతనము
చులుకః చేరెడు పుడిసిలి ముంత
చుల్లిః చుల్లీ పొయ్యి

చూ

చూచుక చూచూక స్తనాగ్రము
చూడా తల పైభాగమందలి జుట్టు చూడాకర్మ కోడిపుంజు లేక నెమలి తలపైనుండునది శిరోభూషణము తల ఉపరిభాగము ఆభరణము
చూడాల వి జుట్టు కలవాడు
చూతః మామిడిచెట్టు
చూర్ణ్ 10 ఉ (చూర్ణయతి తే చూర్ణిత) పొడిచేయు పిండిచేయు నలుగగొట్టు
చూర్ణః చూర్ణ పొడి పిండి ధూళి చందనపరాగము ర్ణః సున్నము
చూర్ణకః పేలపిండి
చూర్ణి చూర్ణీ చూర్ణము పొడి నూరు గవ్వలు
చూర్ణికా వేయించిన పిండిచేసినధాన్యము గద్యభేదము గ్రంథభేదము
చూలః శిరోజములు

చూలికా ఎల్లుకట్టు ఏనుగు చెవి మొదలు (నాటకమ దు) తెరవెనుక ను డి పాత్రలద్వారా ఏదే నొక ఘటనకు స కేత మొసగుట)
చూష్ 1ప (చూషతి చూషిత) త్రాగుట పీల్చుట
చు షా ఏనుగు నడుముకు కె టెడు తోలు మోకు పీల్చుట మొల త్రాడు
చూష్య పీల్చదగిన ఆహారము

చే

చేకితానః శివుడు యదువ శపు రాజు లలో నొకడు (మహాభారత యుద మున పా డవుల వైపు చేరినవాడు)
చేట సేవకుడు ఉపపతి శృ గార నాయకుని యొకానొక సచివుడు
చేటికా సేవిక
చేత్ అ అట్టుగుచో
చేతన వి ప్రాణముతో నున్నది నః ప్రాణి మనుష్యుడు ఆత్మ మనస్సు పరమాత్మ —నా తెలివి ప్రజ్ఞ
చేతస్ న మనస్సు
చేయ వి సంపాది చ తగినది
చేల వస్త్రము
చేష్ 1 ఆ (చేష్టతే చేష్టిత) కదలుట క్రియాశీలముగ నుండుట జీవ లక్షణములు కలిగియు డుట చేయుట ప్రవర్తించుట
చేష్టన కదలిక ప్రయత్నము
చేష్టా కదలిక అభినయము ప్రవర్తన
చేష్టిత కదలిక అభినయము పని ప్రవర్తన

చై

చైతన్య తెలివి ప్రాణము
చైత్యః త్య సరిహదులనుసూచి చ జాతి కట్టడము వేదిక బౌద్ధ లేక జైన మందిరము రచ్చమాను
చైత్రః ఒక నెల బౌదభిక్షువు
చైత్రరథ కుబేరుని ఉద్యానము
చైత్రిః చైత్రికః చైత్రిన్ పు చైత్ర మాసము
చైత్రీ చైత్రమాసపు పూర్ణిమ
చైద్యః శిశుపాలుడు

చో

చోచ నారవస్త్రము తోలు టె కాయ లవంగపుపట
చోదక వి త్రోయువాడు ప్రేరకుడు
చోదనా ప పుట ప్రేరేచుట త్రోలుట
చోద్యం ఆక్షేపము ప్రశ్నము ఆశ్చర్యము
చోరః దొ గ
చోరికా దొ గతనము
చోరిత వి దొగిలి పబడినది

చోలః దక్షిణభారతమ దలి ఒకప్రాచీ
నదేశము (ఇప్పుడు తంజావూరు
ప్రాంతము)
చోష్యం పీల్చదగినది పులుసు

చౌ

చౌరికా దొంగతనము
చౌర్యం దొంగతనము.
చౌలం చూడాకర్మ

చ్యు

చ్యవనం గతి జారుట వంచితు
డగుట వంచన మరణము
నాశము ప్రవహించుట
చ్యు 1 ఆ (చ్యవతే చ్యుత) పడుట
జారుట మునుగుట
చ్యుత్ 1ప (చ్యోతతి చ్యోతిత) పడి
పొఱుట ప్రవహించుట జారుట
చ్యుత జారినది క్రింద పడినది
కదలినది పోయినది
చ్యుతిః అధఃపతనము వంచింప
బడుట నశించుట
చపః గాలి వతెన

ఛ

ఛగః మేకపోతు
ఛగలః మేకపోతు ల నల్లని చీర
ఛగలకః మేకపోతు
ఛటా సమూహము వరుస కిరణ
సమూహము కాంతి
ఛత్ర గొడుగు —త్రః కుక్కగొడుగు
ఛత్రకః కుక్కగొడుగు గుమ్మడి
ఛత్రిక ఛత్రిన్ వి గొడుగు
తీసికొని పోవువాడు
ఛద్ 10 ఉ (ఛదతి తే ఛాద
యతి - తే ఛన్న ఛాదిత)
మూయుట కప్పుట
ఛదః ఛదనం కప్పు మూత ఱెక్క
ఆకు ఈక
ఛదిః సీ ఛదిస్ న ఇంటి కప్పు
ఛద్మన్ న నెపము మోసము
ఛద్ 10 ఉ (ఛదయతి తే
ఛదిత) సంతోషపెట్టు ఒప్పించు
కప్పివేయు
ఛదః కోరిక అభిప్రాయము వశము
ఛందస్ న కోరిక కల్పన స్వతం
త్రేచ్ఛ వేదము వేదమంత్రము
ఛందస్సు
ఛన్న వి కప్పబడినది దాగినది
ఛన్నరుహా తిప్పతీగె
ఛర్ 0 ఉ (ఛరయతి తే ఛరిత)
క్రక్కు
ఛర్దః ఛర్దన ఛర్దిః సీ ఛర్దికా
ఛర్దిన్ సీ క్రక్కుట రోగము
ఛలః ల మోసము నెపము
దుష్టత
ఛలన నా మోసగించుట
ఛలిన్ మోసకాడు

ఛవిః సీ కాంతి వర్ణము సౌందర్యము తేజస్సు ప్రకాశము చర్మము

ఛా

ఛాగః మేకపోతు గీ మేక

ఛాత వి నఱుకబడినది దుర్బలమైనది

ఛాత్రః విద్యార్థి శిష్యుడు

ఛాదన కప్పుట మూయుట

ఛాదిత వి మూయబడినది

ఛాద్మిక వి మోసగాడు

ఛాందస వి వేదసంబంధమైనది ఛందోబద్ధమైనది —సః వేదాధ్యాయి వైదికుడు చాదస్తము కలవాడు

ఛాయా నీడ ప్రతిబింబము కాంతి రంగు సూర్యునిభార్య సమరూపత అసత్యకల్పన సౌందర్యము రక్షణము పంక్తి చీకటి లంచము

ఛాయాతరుః నీడనిచ్చు చెట్టు

ఛాయాపుత్రః శని

ఛి

ఛిత్తిః సీ ఛేదించుట

ఛిత్వర వి నఱుకదగినది

ఛిద్ 7ఉ (ఛినత్తి ఛింత్తే ఛిన్న) నఱుకు ముక్కలుచేయు నాశము చేయుం పోగొట్టుం

ఛిద్ వి నఱుకునది వేఱుచేయునది తొలగించునది నశింపజేయునది

ఛిదా నఱుకుడు ఛేదము

ఛిదుర వి నఱుకునది ఛేదించునది విఱిగినది అస్తవ్యస్తమైనది శత్రువు దూర్తుడు

ఛిద్ర బెజ్జము దోషము న్యూనత

ఛిద్రిత వి బెజ్జమువేయబడినది

ఛిన్న వి నఱుకబడినది రుహా తిప్పతీగె

ఛు

ఛుచ్ఛుందరః (సీ రీ) చుంచెలుక

ఛురికా ఛురీ చురకత్తి

ఛే

ఛేక వి పెంపుడు జంతువు పెంపుడు పక్షి బుద్ధిమంతుడు నగరవాసి

ఛేత్తృ వి ఛేదించువాడు

ఛేదః నఱుకుట ముక్కలు తొలగింపు నాశము విరామము అవసానము

ఛేదన ఖండించుట ఛేదించుట

జ

జక్ష్ 2 ప (జక్షితి జక్షిత జగ) తినుట అనుభవించుట నాశము చేయుట

జక్షణ జక్షిః తినుట అనుభవించుట

జగచ్చక్షుః సూర్యుడు

జగత్ వి తిరుగునది జంగమము పుం గాలి నం లోకము

జగతీ భూమి ప్రపంచము మనుష్యులు గోవు ఒక ఛందస్సు

జగత్ప్రాణః వాయువు
జగన్నాథః విష్ణువు
జగరః కవచము
జగల వి ధూర్తుడు ల కవచము ఒక విధమగు మద్యము
జగ్ధ వి తినబడినది
జగ్ధిః స్త్రీ భోజనము కుడుపు
జఘనం మొల సేన వెనుక భాగము
జఘన్య వి వెనుకటిది; మిక్కిలి దుష్టమైనది అధమము నింద్యము
జఘన్యజ వి తమ్ముడు - జః శూద్రుడు
జంగమ వి తిరుగునది - మః జంగమువాడు
జంఘా పిక్క
జంఘాకారికః దూరదేశమునకు సమాచారమ్ములు చేరవేయువాడు దూత
జంఘాల వి మిక్కిలి వేగముగ పోవువాడు లః లేడి
జంజపూకః జపము చేయువాడు
జటా జడ వేదక్రమమును ముందు వెనుకలుగా చెప్పు విధము
జటాజూటః శివుని జటాజూటము
జటాధరః జడదారి సన్న్యాసి శివుడు
జటాయుస్ పు సంపాతి తమ్ముడగు గృధ్రము
జటిన్ వి జడలు దాల్చిన సన్న్యాసి పు శివుడు జువ్విచెట్టు
జటిలః వి జడలు కలది సింహము మేకపోతు
జఠరః రం ఉదరము వి కఠినమైనది
జడ వి చల్లనిది బుద్ధిమాంద్యము కలది మూగది డ నీరు సీసము
జడతా - త్వం మందగొడితనము
జడిమన్ పు మాంద్యము
జడీభావః మాంద్యము
జతు న లక్క
జతుక లక్క ఇంగువ
జత్రు మూపులయొక్క సంధియెముక
జన్ 4 ఆ (జాయతే జాత) పుట్టుట
జనః మనుజుడు జీవి మహర్లోకమునకు పైనున్న లోకము
జనక వి జన్మనిచ్చువాడు - కః జనక రాజర్షి మిథిలాధిపతి సీతకు తండ్రి
జనతా జనసమూహము మనుష్యజాతి
జనన వి పుట్టించువాడు -న పుట్టుక పుట్టించుట సాక్షాత్కారము ఉదయము జీవనము వంశము
జననిః స్త్రీ తల్లి పుట్టుక
జననీ తల్లి దయ
జనపదః దేశము గ్రామము గ్రామముల సమూహము
జనయితృ వి పుట్టించువాడు పు తండ్రి
జనయిత్రీ తల్లి

జనవాదః జనులు చెప్పుకొను వార్త
జనశ్రుతిః సీ జనులు చెప్పుకొను వృత్తాంతము నానుడి
జనాంతః దేశము
జనాంతిక అ రహస్యముగ ఏకాంతముగ
జనిః జనీ సీ ఉత్పత్తి పుట్టుక స్త్రీ తల్లి భార్య కోడలు
జనిత వి పుట్టి పడినది
జనితృ పు తండ్రి
జనిత్రీ సీ తల్లి
జను (నూ) సీ జన్మము పుట్టుక
జనున్ న పుటుక సృష్టి జీవనకాలము
జన్తుః ప్రాణి వ్యక్తి
జన్తుఫల మేడిచెట్టు
జన్మన్ న పుట్టుక ఉత్పత్తి జీవనకాలము
జన్మపత్రికా జాతకము జన్మకుండలి
జన్మిన్ పు ప్రాణి
జన్యః తండ్రి తోడిపెండ్లికొడుకు మిత్రుడు సామాన్యుడు జనవాదము వి పుట్టువాడు పుట్టిన వాడు ఒకనొకవశముతో సంబంధము కలవాడు న యుదము పుట్టుక ఉత్పాదన శరీరము అంగడి నింద
జన్యా తల్లికి చెలికత్తె తోడిపెండ్లి కూతురు సుఖము
జన్యుః జన్మ ప్రాణి అగ్ని బ్రహ్మ
జప్ 1ప (జపతి జంత జప్త)మంద స్వరముతో ఉచ్చరించుట, మనస్సు లోనే మాటిమాటికి ఉచ్చరించుట మంత్రోచ్చారణము చేయుట
జపః మ దస్వరముతో ఉచ్చరించుట ఏదేని మంత్రమును మందస్వరముతో పలుమారు లుచ్చరించుటీ వేదపారముచేయుట దేవతలనామములను పలుమారు లుచ్చరించుట
జపా దాసనపు చెట్టు
జప్యః జప్య మందస్వరముతో మనస్సులోనే పలుకబడు ప్రార్థన జపయోగ్యమగు ప్రార్థన
జంపతీ ద పతులు ఆలుమగలు
జంబాలః అడుసు పాచి
జంబీరః నిమ్మచెట్టు
జంబీర నిమ్మపండు
జంబు(బూ)కః నక్క నీచమనుష్యుడు
జంభః కోఱ దంతము తిండి ముక్క భాగము ఒక రాక్షసుడు నిమ్మచెట్టు ఆవులింత
జంభకా జంభా జంభికా ఆవులింత
జంభ (భ)రః నిమ్మచెట్టు
జయః విజయము సఫలత జయించుట సూర్యుడు ఇంద్రుని కొడుకు ధర్మరాజు విష్ణు సేవకుడు అర్జునుడు

జయనం జయించుట ఏనుగు గుఱ్ఱము
మున్నగువాని కవచము
జయంతః ఇంద్రుని కొడుకు శివుడు
చంద్రుడు
జయంతీ ఇంద్రుని కూతురు దుర్గాదేవి
టెక్కెము
జయిన్ పు జయము నొందినవాడు
జయిష్ణుః జయశీలుడు
జయ్య వి జయించుటకు యోగ్యమైనది
జరఠ వి కఠినమైనది ప్రాచీనమైనది
క్షీణించినది దుర్బలమైనది పరి
పక్వమైనది
జరణ వి ముదుసలియైన దుర్బల
మైన ణః ఇంగువ
జరత్ వి ముదుసలి దుర్బలుడు
జరద్గవః ముసలియెద్దు
జరతీ వృద్ధస్త్రీ
జరంతః ముదుసలి ముసలియెద్దు
జరా ముసలితనము దుర్బలత జీర్ణ
ముచేయుశక్తి ఒక రాక్షసి
జరాయు న పాము కుబుసము మావి
స్థాని గర్భాశయము
జరాయుజ వి గర్భాశయమునందు
పుట్టినది
జరిత వి వృద్ధుడు క్షీణుడు దుర్బలుడు
జర్జర వి శిథిలమైనది ముసలిది
ముక్కలైనది — రం ఇంద్రుని జెండా
జర్జరిత వి శిథిలమైనది క్షీణించినది

జర్జరీక వి చాల చిల్లులతో నిండినది
శిథిలమైనది
జల వి జడము చల్లనిది లం నీరు
కురువేరు
జలజ పద్మము శంఖము
జలజంతుః చేప ఏదేని జలచరము
జలతరంగః అల ఒకవాద్యవిశేషము
జలదః మేఘము
జలధరః మేఘము
జలధిః సముద్రము నాలుగుసంఖ్య
జలనిధిః సముద్రము
జలనిర్గమః నీరుబయటకు పోవుటకేర్ప
ఱచిన తూము మొ
జలనీలిః — లీ నీ పాచి నాచు
జలపిత్తం అగ్ని
జలపుష్ప కమలము కలువ మొ
జలపూరః జలప్రవాహము నీటిముంపు
జలప్రాయం అధికముగ నీరు కల నది
మొ వాని సమీపప్రదేశము
జలప్రియః చాతకము చేప పంది
జలముచ్ పు మేఘము
జలరుహం తామర కలువ
జలవ్యాలః నీరుపాము
జలశయః — శయనః — శాయిన్ పు
విష్ణువు
జలాకా జలాలుకా జలికా జలుకా
జలూకా జలగ
జలాశయః తటాకము సరస్సు

జనవాదః జనులు చెప్పుకొను వార్త

జనశ్రుతిః స్త్రీ జనులు చెప్పుకొను వృంత్తాతము నానుడి

జనాంతః దేశము

జనాంతికం అ రహస్యముగ ఏకాంతముగ

జనిః జనీ స్త్రీ ఉత్పత్తి పుట్టుక స్త్రీ తల్లి భార్య కోడలు

జనిత వి పుట్టింపబడినది

జనితృ పు తండ్రి

జనిత్రీ స్త్రీ తల్లి

జను (నూ) స్త్రీ జన్మము పుట్టుక

జనుస్ న పుట్టుక సృష్టి జీవనకాలము

జన్తుః ప్రాణి వ్యక్తి

జన్తుఫలః మేడిచెట్టు

జన్మన్ న పుట్టుక ఉత్పత్తి జీవన కాలము

జన్మపత్రికా జాతకము జన్మకుండలి

జన్మిన్ పు ప్రాణి

జన్యః తండ్రి తోడిపెండ్లికొడుకు మిత్రుడు సామాన్యుడు జనవాదము వి పుట్టువాడు పుట్టిన వాడు ఒకనొకవంశముతో సంబంధము కలవాడు న యుద్ధము పుట్టుక ఉత్పాదన శరీరము అంగడి నింద

జన్యా తల్లికి చెలికత్తె తోడి పెండ్లి కూతురు సుఖము

జన్యుః జన్మ ప్రాణి అగ్ని బ్రహ్మ

జప్ 1ప (జపతి జంత-జప్త)మంద స్వరముతో ఉచ్చరించుట, మనస్సులోనే మాటిమాటికి ఉచ్చరించుట, మంత్రోచ్చారణము చేయుట

జపః మందస్వరముతో ఉచ్చరించుట, ఏదేని మంత్రమును మందస్వరముతో పలుమారు లుచ్చరించుట, వేదపారముచేయుట దేవతలనామములను పలుమారు లుచ్చరించుట

జపా దాసనపు చెట్టు

జప్యః జప్యం మందస్వరముతో మనస్సులోనే పలుకబడు ప్రార్థన జపయోగ్యమగు ప్రార్థన

జంపతీ దంపతులు ఆలుమగలు

జంబాలః అడుసు పాచి

జంబీరః నిమ్మచెట్టు

జంబీరం నిమ్మపండు

జంబు(బూ)కః నక్క, నీచమనుష్యుడు

జంభః కోఱ దంతము తిండీ ముక్క భాగము ఒక రాక్షసుడు, నిమ్మచెట్టు ఆవులింత

జంభకా జంభా జంభికా ఆవులింత

జంభ (భ)రః నిమ్మచెట్టు

జయః విజయము సఫలత జయించుట సూర్యుడు ఇంద్రుని కొడుకు ధర్మరాజు విష్ణు సేవకుడు అర్జునుడు

జాతికోశః జాజికాయ
జాతిపత్రి జాతిపర్ణా జాపత్రి
జాతిబ్రాహ్మణః జన్మచేత మాత్రమే బ్రాహ్మణుడై స్వాధ్యాయాదులు లేనివాడు
జాతిసారః జాతిస్మృత జాజికాయ
జాతీ జాజిపుష్పము ఫల జాజికాయ
జాతు అ ఒకానొకప్పుడు ఎన్నడును
జాతుష వి లక్కచే చేయబడినది
జాత్య వి సత్కులమున పుటినది శ్రేష్ఠమైనది సుందరమైనది
జానకీ జనకరాజు కూతురు రామపత్ని సీత
జానపద పల్లెటూరివాడు దేశము ఊరు
జానుః ను మోకాలు
జానుదఘ్న వి మోకాటిలోతు కలది
జాపః జపము వేదాధ్యయనము ప్రార్థన
జాపక వి జపము చేయువాడు
జాబాలః మేకలకాపరి
జామదగ్న్యః పరశురాముడు
జామాతృ పు అల్లుడు స్వామి ప్రొద్దు తిరుగుడుచెట్టు
జామిః సీ చెల్లెలు కూతురు కోడలు సన్నిహిత సఌండస్త్రీ గుణవతి పు సోమరి జామచెట్టు
జామిత్ర జాతకచక్రములో లగ్నము నుండి యేడవ స్థానము
జామేయః మేనల్లుడు
జాంబవం నేరేడుపండు బంగారము
జాంబవత్ పు ఎలుగులకు రాజు
జాంబూనద బంగారము ఉమ్మెత్త చెట్టు
జాయమాన వి పుట్టుచున్నది కలుగుచున్నది
జాయా భార్య -పతీ దంపతులు
జాయుః ఔషధము వైద్యుడు
జారః ఉపపతి అంకుమగడు
జారిణీ వ్యభిచారిణి
జాల వల సాలెగూడు కిటికి కవచము తీగెలతో అల్లిన శిరస్త్రాణము నేత్రరంధ్రము మాయ మోసము వికసించని పుష్పము సమూహము
జాలకం వల, సమూహము కిటికి మొగ్గ పక్షిగూడు మోసము ఒక ఆభరణము మునగకాయ
జాలికః జాలరి బోయవాడు సాలెపురుగు రాజ్యపాలుడు మోసగాడు లికా వల స కెళ్లతో చేసిన కవచము సాలెపురుగు జలగ విధవ ఇనుము పట్టుగుడ
జాలీ పొట్లచెటు
జాల్మ వి క్రూరుడు అవివేకి అల్పుడు ధనములేనివాడు
జావన్య వేగము
జాహక ఎల్లి
జాహ్నవీ గంగానది

జి

జి 1ప (జయతి జిత) జయించుట ఓడించుట

జిగీషా సీ జయించు కోరిక

జిగీషు వి జయించు ఇచ్ఛకలవాడు

జిఘత్సా సీ తిను కోరిక ఆకలి

జిఘత్సు వి ఆకలిగొన్నవాడు

జిఘాంసా చంపు కోరిక

జిఘాంసు వి చంప నిచ్ఛకలవాడు

జిఘృక్షా పుచ్చుకొనెడి కోరిక

జిఘృక్షు వి పుచ్చుకొను నిచ్ఛకలవాడు

జిఘ్ర వి వాసనచూచువాడు ఊహించువాడు పరిశీలకుడు

జిజ్ఞాసా సీ తెలియనిచ్ఛ

జిజ్ఞాసు వి తెలియ నిచ్ఛకలవాడు

జిత వి జయింపబడినది

జిత్వర వి జయశీలుడు

జినః బౌద్ధుడు లేక జైనుడు విష్ణువు వి విజయము నొందినవాడు ముదుసలి

జిష్ణు వి జయశీలుడు -ష్ణుః ఇంద్రుడు అర్జునుడు సూర్యుడు

జిహ్మ వి వంకరైనది -హ్మం మోసము

జిహ్మగ వి వంకరగా పోవునది -గః పాము

జిహ్వాః -హ్వా నాలుక

జిహ్వాల వి పేరాశ కలవాడు

జీ

జీన వి ముదుసలి క్షీణుడు -నః తోలుసంచి

జీమూతః మేఘము

జీరకః జీరణః జీలకఱ్ఱ

జీర్ణ వి ముదుసలి చినిగినది ప్రాతది శిథిలమైనది -ర్ణః ముసలివాడు చెట్టు -ర్ణం గుగ్గిలము

జీర్ణిః వార్ధకము దుర్బలత కృశత్వము

జీవ్ 1ప (జీవతి జీవిత) జీవించుట, పునర్జీవించుట ఉండుట వృత్తి నిర్వహించుట

జీవంజీవః చకోరపక్షి

జీవ వి బ్రతుకునది నిలచునది, -వః ప్రాణము జీవన సిద్ధాంతము జీవనము జీవము, జీవి జీవనోపాయము బృహస్పతి

జీవక వి జీవించువాడు భిక్షమెత్తి బ్రతుకువాడు వడ్డిచే బ్రతుకువాడు -కః ప్రాణి వేగిసచెటు

జీవత్ వి జీవించియుండునది

జీవదః వైద్యుడు శత్రువు వి జీవము నిచ్చువాడు

జీవన వి జీవనప్రదుడు ప్రాణప్రదుడు -నః ప్రాణి వాయువు -నం బ్రతికియుండుట బ్రతుకు తెరువు నీరు వృత్తి

జీవనకం ఆహారము

జీవనీ జీవనీయా పాలకూర
జీవనీయ నీరు అప్పుడే పితికినపాలు
జీవనౌషధ బ్రతుకజేయు మందు
జీవన్తీ జమ్మి బదనిక తిప్పతీగె పాలకూర
జీవా నీరు భూమి భూషణధ్వని
వి టినారి జీవనోపాయము వస
జీవాతుః –తు బ్రతుకు జీవగఱ్ఱ ఆహారము ప్రాణము
జీవికా బ్రతుకుతెరువు
జీవిత వి జీవించియున్నది ఉన్నది మఱల బ్రతికినది త ప్రాణము ఆయువు వృత్తి
జీవిన్ వి జీవి చున్నాడు పు ప్రాణి
జీవ్యా వృత్తి
జుగుప్సన జుగుప్సా రోత నింద అవమానము
జుష్ 6 ఆ (జుషతే జుష) స తుష్టు డగుట అనుకూలుడగుట మిక్కిలి యిష్టపడుట అనుభవి చుట సేవి చుట పోవుట నివస చుట ప్రవేశి చుట ఎన్నుకొనుట
జుష్ 1ప 10ఉ (జోషతి జోషయతి తే) తర్కి చు ఆలోచి చు పరీ క్షించు గాయపఱచు స తోషి చు
జుష్ట వి ప్రసన్నుడు స తుష్టుడు ఆశ్రితుడు స పన్నుడు యుక్తుడు
జుహూః హోమమున ఘృతమునగ్నిలో ఆహుతిచేయుట కుపయోగి చు కొయ్యవస్తువు స్రుగ్భేదము
జూటః –టక జడముడి
జూతిః వేగము
జూర్తిః సీ జ్వరము

జృ

జృ 1ప (జరతి జరిత) వ చుట వినీతుని జేయుట, అతిక్రమి చుట
జృభ్ జృ భ్ 1ఆ (జృభతే జృ భతే జృంభిత – జృబ్ధ) ఆవులించు తెఱచు పెంచు వ్యాపింపజేయు
జృ భః –భం భణం, భా ఆవులి త ఒడలు విఱుచుకొనుట వికస చుట
జృ భితం ఆవులింత

జౄ

జౄ 1 4 9ప 10ఉ (జరతి జీర్యతి జృణాతి జారయతి తే జీర్ణ– జారిత) వృద్దు డగుట శిథిల మగుట శుష్కి చుట నశి చుట జీర్ణమగుట

జే

జేతృ పు జయి చువాడు విష్ణువు
జేమన భోజనము తి డి

జై

జైత్ర వి జయి చువాడు విజయ పథమందున్నవాడు ఉత్కృష్టుడు త్రః విజయము నొ దినవాడు పాదరసము త్ర విజయము

జైనః జైనశాస్త్ర మెఱిగినవాడు -నం జైనమతము
జైమినిః మీమాంసాదర్శనకారుడగు మహర్షి
జైవాతృక వి దీర్ఘాయువు కలవాడు పలుచనిది సన్ననిది - కః చంద్రుడు కర్పూరము కుమారుడు మందు పంటకాపు

జో

జోంగకం అగరువు
జోంగటః వేవిళ్ల
జోటింగః శివుడు
జోషః సంతృప్తి సుఖానుభవము ఆనందము మౌనము - షం అ యథేచ్ఛగా సుఖముగా మౌనముగా
జోషా జోషిత్ సీ స్త్రీ

జ్ఞ

జ్ఞ వి (సమాసముచివర వచ్చునపుడు) తెలిసినవాడు బుద్ధిమంతుడు -జ్ఞః విద్వాంసుడు చైతన్యవంతుడగు ఆత్మ బుధగ్రహము కుజుడు బ్రహ్మ
జ్ఞపిత జ్ఞప్త వి తెలుపబడినది
జ్ఞప్తిః సీ తెలివి బుద్ధికుశలత చాటింపు
జ్ఞా 9ఉ (జానాతి జానీతే జ్ఞాత) తెలిసికొను నేర్చుకొను పరిచయము పొందు పరిశీలించు గుర్తించు పరీక్షించు గమనించు గౌరవించు ప్రేరణార్థమున (జ్ఞాపయతి- తే)తెలుపుట వెల్లడిచేయుట కోరుట అడుగుట తెలిసికొన గోరుట
జ్ఞాత వి తెలిసికొనబడినది నిశ్చితమైనది
జ్ఞాతవ్య వి తెలియదగినది
జ్ఞాతిః తండ్రికి సంబంధించినవాడు తండ్రి సోదరుడు మున్నగువారు తన గోత్రమువాడు బంధువు
జ్ఞాతేయం బంధుత్వము
జ్ఞాతృ పు బుద్ధిమంతుడు పరిచితుడు
జ్ఞానం తెలిసికొనుట అర్థము చేసికొనుట పరిచయము పొందుట, ప్రవీణుడగుట జ్ఞానము నేర్చుట చేతన మోక్షవిషయకమగు బుద్ధి
జ్ఞానిన్ పు వేదాంతి జ్యోతిష్కుడు, కోడి వి జ్ఞానము కలవాడు
జ్ఞానేంద్రియం తెలిసికొనుఇంద్రియము
జ్ఞాపక వి తెలియజేయుట నేర్పుట -కః ఉపాధ్యాయుడు యజమాని -కం సూచించునది
జ్ఞాపనం తెలియజేయుట
జ్ఞాపిత వి తెలుపబడినది ప్రకటింపబడినది
జ్ఞీప్సా తెలియగోరిక జిజ్ఞాస
జ్ఞేయ వి తెలియ దగినది

జ్యా

జ్యా స్త్రీ వింటినారి తల్లి భూమి

జ్యానిః స్త్రీ వార్ధకము క్షయము విడచుట నది

జ్యాయస్ వి వయోవృద్ధుడు మిక్కిలి శ్రేష్ఠుడు గొప్పవాడు

జ్యేష్ఠ వి మిక్కిలి వృద్ధుడు మిక్కిలి శ్రేష్ఠుడు పుః జ్యేష్ఠమాసము పెదన్న

జ్యేష్ఠా పెదక్క ఒక నక్షత్రము మధ్య వ్రేలు బల్లి గంగానది

జ్యైష్ఠః జ్యేష్ఠమాసము జ్యేష్ఠపూర్ణిమ చిన్నబల్లి

జ్యైష్ఠ్యం ప్రాధాన్యము ప్రాథమ్యము

జ్యోతిర్మయ వి నక్షత్రములతో కూడినది

జ్యోతిష వి భూగోళ లేక జ్యోతిశ్శాస్త్ర సంబంధమైన పుః జోస్యుడు వేదాంగము లారింటిలో నొకటి

జ్యోతిష్మత్ వి ప్రకాశమానమైనది జ్యోతిర్మయమైనది పుం సూర్యుడు స్త్రీ రాత్రి (చుక్కలచే వెలుగునది)

జ్యోతిస్ న వెలుగు నక్షత్రము కన్ను పు సూర్యుడు అగ్ని

జ్యోత్స్నా వెన్నెల

జ్యోత్స్నీ వెన్నెలరాత్రి

జ్వ

జ్వర్ 1ప (జ్వరతి జూర్ణ) జ్వరము లేక ఆవేశములచే వేడెక్కుట జ్వరితుడగుట రోగియగుట

జ్వర వేడిమి దుఃఖము జ్వరము

జ్వరిత జ్వరిన్ వి జ్వరముకలవాడు

జ్వల్ 1ప (జ్వలతి జ్వలిత) ప్రకాశముతో మండుట ప్రకాశించుట తగులబడుట (ప్రేరణనము జ్వలయతి-తే) తగులబెట్టుట ప్రజ్వలింపజేయుట వెలిగించుట

జ్వలన వి మండుచున్నది ప్రకాశించుచున్నది నః అగ్ని మూడు —న మండుట కాలుట ప్రకాశించుట

జ్వలిత వి మండినది ప్రకాశించినది

జ్వాలః మంట కాగడా

జ్వాలా మంట

ఝ

ఝః వానతోడువచ్చుగాలి బృహస్పతి గణగణధ్వని

ఝ కారః కృతం తుమ్మెదల రొద

ఝ కారిణీ గ గానది

ఝంకృతిః ఝ కారము ఆభరణముల ధ్వని

ఝంఝా వాయువు లేక వర్షపు ధ్వని గాలితో కూడిన వాన

ఝంఝూవాతః గాలివాన

ఝటితి అ శీఘ్రముగా వెంటనే
ఝంపః ఝంపా దూకుడు
ఝరః ఝరా ఝరీ సెలయేరు
ప్రవాహము
ఝర్ఝరః తయిముడి యను వాద్యవిశే
షము కలియుగము వెదురుగడ,
-రా వేశ్య
ఝల్లకం ఝల్లకీ ఝల్లీ డోలు
ఝషః చేప పెనుమీను మీనరాశి
వేడి -షం ఎడారి
ఝాంకృతం గజ్జెలకడియాలు
ఝిల్లీ సంగీతమునకు వలయు వాద్య
విశేషము
ఝిల్లికా సూర్యకాంతి 'ప్రకాశము
ఈలపురుగు
ఝిల్లీః సీ దీపపువత్తి కాంతి ఈల
పురుదు ఈలపురుగు కూత
ఝీరుకా ఈలపురుగు
ఝంటః చెట్టు పొద
ఝూడః పోకచెట్టు

ట

టంక్ 10ఉ (టంకయతి-తే, టంకిత)
కట్టు ముడివేయు, కప్పు, కుట్టు
టంకః -కం గడ్డపార గొడ్డలి కత్తి
కత్తియొఱ కోపము, గర్వము కాలు
టంకకః వెండినాణెము
టంకశాలా నాణెములు ముద్రించుస్థానము
టంకణం వెలిగారము ఒకజాతిగుఱ్ఱము

టంకారః అల్లెత్రాటిధ్వని అఱుపు
ప్రసిద్ధి
టంకారిన్ వి అల్లెత్రాటిధ్వని కలది
టంకికా చిన్నగొడ్డలి
టంగః టంగం గొడ్డలి చిన్నగొడ్డలి
టట్వరీ వాద్యవిశేషము పరిహాసము

టా

టాంకారః అల్లెత్రాటిధ్వని

టి

టిట్టిభః కాటుకపిట్ట లకుముకిపిట్ట
టిప్పణిః -ణీ టీక టీకకు టీక

టీ

టీక్ 1ఆ (టీకతే టీకిత) పోవు
వెడలు టీకా వివరణము

డ

డమరః అల్లరి శత్రువును అఱుపులు
మ్రోతలచే భయపెట్టుట రం భయ
ముతో పరుగెత్తుట
డమరుః చర్మవాద్యము
డంబ్ 10ఉ (డంబయతి-తే)విసరు
పంపు ఆజ్ఞాపించు చూచు
విడంబ్ పరిహసించు మోసగించు
డంబర వి ప్రసిద్ధమైన -రః సమూ
హము గుంపు ప్రదర్శనము
పోలిక గర్వము
డయనం ఎగురుట, పల్లకి

డా

డాకినీ పిశాచస్త్రీ

డాంకృతి గ ట గణగణమని మ్రోగుట
డామర వి భయంకరమగు అల్లరితో కూడిన పోలికకల్, -రః అలజడి ఉత్సవ కోలాహలము
డాలిమః చూ దాడిమః

డి

డి గరః సేవకుడు
డి డిమః ఒక విధమగు వాద్యవిశేషము
డి డి(డీ)రః నురుగు సముద్రపునురుగు
డిమం దశరూపకములలో నొకటి
డి ఙః దేశోపద్రవము అల్లరి భయము వలన నేర్పడిన అలజడి పసిపాప లేక లేగ గ్రుడ్డు ఐ తి
డి భికా కాముకురాలగు స్త్రీ ఫీటిబుగ్గ
డింభః డింభకః చిన్నబిడ్డ చిన్నజంతువు

డీ

డీ 1 4 ఆ (డయతే డీయతే డీన) ఎగురు ఆకాశమున పోవు
డీన వి ఎగిరినది - న పక్షి ఎగురుట

డు

డు డుక వి నీచుడు క్రూరుడు. కః డు డిగపు చెట్టు
డు డుభః విషములేని యొక జాతిసర్పము
ఢులిః సీ ఆడుతాబేలు
డోర చేతికి కట్టుకొను వ్రతసూత్రము (క కణము)

డో

డోలః అభినయహస్త విశేషము
డోలన ఊచుట ఊపు
డోలా ఊయెల
డోలాయమాన వి ఊగిసలాడునది

ఢ ఢా

ఢక్కా ఢ కా పటహము
ఢామరా పెదబాతు
ఢాల డాలువాలు
ఢాలిన్ పు డాలు తాల్చిన యోధుడు

ఢు

ఢుంఢిః గణపతి
ఢులిః సీ ఆడుతాబేలు

ఢౌ-ఢౌ

ఢోల్లః ఢౌలః డోలు
ఢౌక్ 1ఆ (ఢౌకతే ఢౌకిత) పోవు
ఢౌకన ఇచ్చుట బహుమానము లంచము

త

తకిల వి మోసగాడు
తక్ర మజిగ
తక్రాటః కవ్వము
తక్ష్ 1 5ప (తక్షతి తక్ష్ణోతి తష) చెక్కు నఱకు చీల్చు ముక్కలుచేయు చేయుట నిర్మించు గాయపఱచు
తక్షకః వడ్రంగి సూత్రధారుడు విశ్వకర్మ నాగరాజు
తక్షణం కోయ్య చెక్కుట

తక్షన్ పు వడ్రంగి
తగరః పందివర్ధనము పొట్టేలు
తంక్ 1ప (తంకతి తంకిత)సహించు నవ్వు నిరాశతో బ్రతుకు.
తంకః దుఃఖమయజీవనము వియోగాదులవలన కలిగిన దుఃఖము భయము కాసెయులి
తంకనం దుఃఖమయజీవనము
తటః వాలు ఆకాశము క్షితిజము
తటః తటా తటీ తటం ఒడ్డు వాలు ఏటవాలు భాగముకల ఏదేని శరీరాంగము (ఉదా- స్తనతట కుచతటీ లలాటతట శ్రోణీతట ము)
తటస్థ వి తీరమం దున్నవాడు ఉదాసీనుడు
తటాకః - కం చెఱువు
తటినీ నది
తడ్ 10 ఉ (తాడయతి-తే తాడిత) కొట్టు బాదు డీకొట్టు దండరూపముగ కొట్టుట ప్రయోగించుట వీణాదివాద్యముల తీగెలను మీటుట
తడాగః -గం చెఱువు
తడిత్ మెఱుపు -గర్భః మేఘము
తడిల్లేఖః మెఱుపుతీగె
తడిత్వత్ వి మెఱుపులు కలది మేఘము
తండులః బియ్యము
తత వి వ్యాపించినది కప్పబడినది -తం తీగెకల వాద్యవిశేషము

తతస్ అ అనంతరము అప్పటినుండి అప్పటినుండి, అటు ఎమ్మట కావున
తతస్త్య వి అప్పటినుండి వచ్చుచున్నవాడు లేక అచ్చటినుండి పోవుచున్నవాడు
తతిః వరుస క్రమము సమూహము, గుంపు
తత్కాలః వర్తమానకాలము
తత్కాలః అ వెంటనే
తత్క్షణః ఆసమయము
తత్క్షణం -క్షణాత్ అ వెంటనే
తత్క్రియ వి వేతనములేకయే పని చేయువాడు
తత్పరః ఒకే విషయమందు లగ్నమైన మనస్సుకలవాడు
తత్త్వం లేదా తత్వం సహజస్థితి వాస్తవము ప్రధానసిద్ధాంతము జీవాత్మసహజస్థితి లేక పరమాత్మసృష్టమగు భౌతికప్రపంచము, మూలప్రకృతి, మనస్సు సూర్యుడు వాద్యభేదము (విలంబితము) ఒక నృత్యము
తత్త్వతః అ వాస్తవరూపముగ ఉన్నదియున్నట్లుగా
తత్ర అ అచట ఆ ప్రదేశమంతు ఆ అవసరమందు ఆపరిస్థితియందు
తత్రత్య వి అచటపుట్టినవాడు ఆ స్థానమునకు చెందినవాడు

తథా అ అవితథముగ అట్లే నిజ
ముగా - విధ వి॥ అట్టివాడు
తథాత్వం అట్టియుతి, సవికల్పతి నిజము
తథ్య వి తథ్యమైన యథార్థమైన
-థ్యం సత్యము, వాస్తవము
తద్ సర్వ అది (చేతలేనిది అగవ
దనిది) వాడు ఆమె ప్రసిద్ధమై
నది అదియే
తదనంతర తదనం-అ అటుపిమ్మట
తదర్థ వి అ దుకొఱకైనది
తదర్హ వి దానికి తగినది
తదవధి అ అప్పటివఱకు
తదా అ అప్పుడు ఆసమయమున
అట్టిచో
తదాత్వం ఆసమయము, అప్పుడు
తదానీం అ అప్పుడు ఆసమయమున
తదానీంతన వి అప్పటి తత్సమ
కాలికమైనది
తదీయ వి దానికి సంబంధించిన
తదేకచిత్త వి అదియే మనస్సునందు
కలవాడు
తద్వత్ అదికలిగినది దానితో కూడి
నది దానివలె దానితో సమానముగా
తన్ 8ఉ (తనోతి తనుతే తత)చాచు
విస్తరించు పొడిగించు వ్యాపించు
మూయు నింపు, ఉత్పత్తిచేయు
మూలమగు చేయు నిర్వహించు
తనయః కొడుకు - యా కూతురు
తనిమన్ పు చిక్కుట సన్నగుట
తనీయస్ వి లఘువు సూక్ష్మము
చిన్నది
తను వి సన్నని చిన్న బక్క-
సుకుమారమైన -నుః సీ శరీ
రము బాహ్యస్వరూపము స్వభా
వము చర్మము
తనుత్రం కవచము
తనుత్రాణం కవచము
తనుమధ్యా సన్నని నడుముకల స్త్రీ
తనురుహం వెంట్రుక
తనుస్ న శరీరము
తనూ సీ శరీరము
తనూకృతం చెక్కబడినది
తనూజః కొడుకు జా కూతురు
తనూనపాత్ పుః అగ్ని
తనూభవః కుమారుడు
తనూరుహ వెంట్రుక
తంతుః దారము తీగె సాలెగూడు
సంతానము
తంతుకః దారము ఆవాలు
తంతుకోశం దారమును శుభ్రము
చేయుటకు సాలెవాడుపయోగించు
నాడె నూలు వడికెడి కదురు
తంతుకీటః పట్టుపురుగు
తంతునాగః సర్పాకారముకల పెద్ద
జలజంతువు
తంతునాభః సాలెపురుగు
తంతుభః ఆవాలు

తంతువాద్యం తీగెలుకల వాద్యవిశేషము వీణ మొ

తంతువానం నేయుట

తంతువాయః సాలెవాడు సాలెపురుగు

తంత్ర్ 10ఉ (తంత్రయతి-తే తంత్రిత) పాలించు అదుపులోపెట్టు ఆధారమగు నిర్వహించు

తంత్రం మగ్గము దారము నూలు పడుగు వంశజుడు అవిచ్ఛిన్నమగు వంశక్రమము క్రమబద్ధమైన సంప్రదాయాది పద్ధతి ముఖ్య విషయము పరాధీనత వైజ్ఞానిక గ్రంథము గ్రంథవిభాగము దేవపూజాదులను నిర్దేశించు గ్రంథరాశి (సంహితలు) ఔషధము శపథము రాజభటులు రాజ్యము పరిపాలన సేన గుట్ట ఇల్లు అలంకారము సంపద సంతోషము

తంత్రకః ఉదుకని క్రొత్తవస్త్రము

తంత్రణం ప్రజాపాలనము

తంత్రజ్ఞః కుట్ర చేయనేర్చినవాడు

తంత్రవాపః సాలెవాడు

తంత్రశాలా నేయుచోటు

తంత్రికా తిప్పతీగె తంతి నరము

తంత్రిః స్త్రీ సీ తీగె అల్లెత్రాడు వీణతీగె

తంద్రా కునికిపాటు తూగుట ఆలస్యము అలసత

తంద్రాలు వి అలసినవాడు తూగుచున్నవాడు

తంద్రీః తంద్రీ కునికిపాటు తూగు

తన్మయ వి దానితో నిర్మించినది తత్స్వరూపమైనది

తన్మాత్రం రూపరసగంధ స్పర్శశబ్దములను పంచతన్మాత్రలలో నొకటి

తన్వీ కృశించిన దేహముకల స్త్రీ మృదుశరీరము కలస్త్రీ

తప్ 1ప (తపతి తప్త) ప్రకాశించు వెచ్చగానుండు బాధను సహించు, శరీరమును కృశింపజేయు తగులబడు

తప వి మంట పెట్టునది, వెచ్చజేయునది కాల్చివేయునది బాధపెట్టునది - పుః వేడి సూర్యుడు, వేసవికాలము, తపస్సు

తపనః సూర్యుడు వేసవికాలము, సూర్యకాంతమణి ఒక నరకము శివుడు జిల్లేడుమొక్క

తపనాత్మజః తపనతనయః యముడు

తపనాత్మజా తపనతనయా యమునానది

తపనచ్ఛదః ప్రొద్దుతిరుగుడు పువ్వు

తపనీయం బంగారము

తపస్ న వేడిమి బాధ, తపస్సు చేయుట నైతికగుణము ఏడు లోకములలో నొకటి పు మాఘ

మాసము పు న శిశిర ఋవు
హేమంతఋవు గ్రీష్మఋవు
-తపసః సూర్యుడు చంద్రుడు ఒక
పక్షి
-తపస్యః ఫాల్గునమాసము అర్జునుడు
-స్యా వ్రతచర్య
-తపస్విన్ వి తపము చేయుచున్న
వాడు నిష్పాపియుడు దయజూప
దగినవాడు
-తప్త వి కాచబడినది తపపజేయ
బడినది కరిగి చబడినది బాధి చ
బడినది ఆచరి చబడినది
తప్తకాంచనం మేలిమి బంగారము
తప్తకృచ్ఛ్రం ఒక విధమగు కఠిన
పొరబ్ధ
-తప్తరూపకం శుదిచేసినవెండి
-తప్ తప (తామ్యతి తాంత)అలయు
బాధనొ దు
తమస్ న చీకటి నరకము దలియ
ధకారము మానసమ్ఖమ త్రిగుణ
ములలోనొకటి, దుఃఖము పాపము
పుం న రాహువు
-తమసః చీకటి బావి
-తమస్వినీ తమీ రాత్రి
తమాలః చీకటిమ్రాను నుదుటదాల్చు
చందనపుబొటు కత్తి
-తమిః తమీ సీ చీకటిరాత్రి రాత్రి
మూర్ఛ పసుపు

తమిస్ర వి చీకటియైన స్రం చీకటి
భ్రమ కోపము
తమిస్రా చీకటిరాత్రి చిమ్మచీకటి
తమోనుద్ పు సూర్యుడు చంద్రుడు
వి చీకటిని పాఱద్రోలువాడు
త బా తమ్యా ఆవు
తరః దాటుట పడవకూలి స్థానం
దిగుచోటు
తరక్షః తరక్షుః సవంగి
తరంగః అల గ్ర థభాగము
దుముకు గ తు
తర గిణీ నది
తర గిత వి అలలతోకూడిన కల్లో
లితమైన పొంగివచ్చుచున్న
తరణః ఓడ పడవ స్వర్గము బం
దాటుట జయి చుట
తరణిః సూర్యుడు కా తికిరణము -
ణిః ణీ పడవ
తరల వి కదలుచున్నది అస్థిరమైనది
ప్రకాశించుచున్నది ద్రవరూప
మైనది కాముకుడు స్వేచ్ఛాచారి
లః హారపు మధ్యమణి హారము
పల్లప్రదేశము అడుగుభాగము
రత్నము ఇనుము
తరలా గ జి
తరవారిః కత్తి
తరస్ న వేగము బలము ఒడు
దాటుచోటు తెప్ప

తరసం మాంసము

తరసానః నావ

తరస్విన్ వి వడి కలవాడు బలము కలవాడు పు వార్తాహరుడు వాయువు శూరుడు గరుత్మంతుడు

తరిః -రీ పడవ బట్టలు పెట్టుకొను పెట్టె పొగ

తరికః,-కిన్ పు పడవనడపువాడు

తరికా తరిత్రం తరిత్రి తరిణీ పడవ ఓడ,

తరీషః పడవ సముద్రము యోగ్యుడు స్వర్గము పని

తరుః చెట్టు

తరుణ వి తరుణుడైన యౌవనమును పొందిన అప్పుడే పుట్టిన సుకుమారుడైన నూతనమైన -ణః యువకుడు -ణీ యువతి

తర్క 10 ఉ (తర్కయతి -తే తర్కిత) ఊహించు నమ్ము, విచారణచేయు, ఆలోచించు నిశ్చయించు ప్రకాశించు మాటలాడు

